RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 218 | బుధవారం, ఆగస్టు 19, 2026, | పేజీలు - 06 | వెల : 3/-

# పార్టీ పదవుల నుంచి అవుట్

## మోదీ కేబినెట్ లో ఆ ఇద్దరికీ ఎంట్రీ..!!

**న్యూఢిల్లీ :** తెలంగాణ కేంద్రంగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. తాజాగా ప్రకటించిన బీజేపీ జాతీయ కమిటీలో తెలంగాణకు చోటు కల్పించలేదు. ఇప్పటి వరకు జాతీయ నాయకత్వంలో ఉన్న ఇద్దరి నీ తప్పించారు. దీని వెనుక పక్కా వ్యూహం ఉన్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో త్వరలో జరిగే మోదీ కేబినెట్ ప్రక్షాళనలో తెలంగాణ నుంచి ఇద్దరికి అవకాశం దక్కనున్నట్లు తెలుస్తోంది. దీంతో.. కేబినెట్ లో ఇన్.. అవుట్ పైన చర్చ మొదలైంది.బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీం లో కీలక మార్పులు జరిగాయి. ఏపీ నుంచి ఒక విధంగా ప్రాధాన్యత పెరిగింది. తెలంగాణకు అసలు ప్రాధాన్యత దక్కలేదు. బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర పార్టీకి ఝలక్ ఇచ్చిందనే చర్చ మొదలైంది. దేశంలోని దాదాపు 23 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నేతలకు ఈ టీమ్ లో అవకాశం కల్పించగా.. దక్షిణాదిన ప్రాతినిధ్యం లభించని



ఏకైక రాష్ట్రం తెలంగాణగా నిలిచింది. డీకే అరుణ స్థానంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని నియమించారు. అలాగే.. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడుగా ఉన్న కె.లక్ష్మణ్ స్థానంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు అమర్ పాల్ మౌర్యను నియమించారు. తెలంగాణను 'గేట్ వే ఆఫ్ సౌత్'గా భావిస్తున్న బీజేపీ కేంద్ర నాయకత్వం.. రాష్ట్రంలో ఎవరికీ చోటు కల్పించకపోవడం రాష్ట్ర పార్టీ నేతలకు అంతు చిక్కటం లేదు. బీజేపీ నాయకత్వ ఆలోచనల పైన ముఖ్య నేతలు తర్జన భర్జన పడుతున్నారు.ఇదే సమయంలో దక్షిణాది నుంచి కేరళం, తమిళనాడు, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు అవకాశం ఇచ్చిన పార్టీ జాతీయ నాయకత్వం, తెలంగాణాకు ఒక్క పోస్టు కూడా ఇవ్వ కపోవడం నిరాశగా మారింది. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం మా పార్టీ నాయకత్వం ఇటీవలే కొంత కఠినంగా వ్యవ హరించడం ఆరంభించింది. అయితే.. కేంద్ర మంత్రి వర్గంలో డీకేఅరుణకు చోటు కల్పించేందుకే ఆమెను పార్టీ జాతీయ ఉపా ధ్యక్షురాలి పదవి నుంచి తప్పించారనే ప్రచారం జోరుగా జరుగు తోంది. కాకపోతే, కేంద్ర మంత్రివర్గంలో కిషన్ రెడ్డి, బండి సం జయ్ ఇప్పటికే తెలంగాణకు ప్రాతినిధ్యం చెబుతున్నారు.

### బీసీల లెక్కలు తేల్చిన

# తొలి ప్రభుత్వం మాదే

## : సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు18:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు.తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు.

# హరీశ్‌రావు కాదు.. అబద్దాల రావు..

## మంత్రి పొంగులేటి సెటైర్లు



**హైదరాబాద్, ఆగస్టు 18 :** మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుం టున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు (మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని పేర్కొన్నారు.ఆ భూములను 22ఏ నుంచి తొలగిస్తాం..హరీశ్‌రావు ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివబోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చి తంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

### మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష..

# పొంగులేటిపై హరీశ్ ఫైర్

**మల్కాజిగిరి, ఆగస్టు 18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాటా ్లడుతూ.. రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయాలతో రాష్ట్ర పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని వ్యాఖ్యానించారు. రాత్రికి రాత్రే కాలనీల్లో ప్రభుత్వం అమ్మిన భూములు, హెచ్ఎండీఏ అమ్మిన భూములను కూడా నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. 'మీరు చేసిన తప్పులకి ప్రజలకు ఎందుకు శిక్ష? పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు నా చేతిలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తప్పు చేశారు.. సారీ అని పొంగులేటి చెప్తే సరిపోతుందా? ఇది 30% గవర్నమెంట్... ఏ పని కావాలన్నా 30% కమీషన్ అడుగుతున్నారు' అంటూ విరుచుకుపడ్డారు.రేవంత్ రెడ్డి ఇల్లు



నిషేధిత జాబితాలో ఉందని.. మరి సీఎం ఎక్కడ మీసేవకు వెళ్లి దరఖాస్తు చేసుకున్నారో చెప్పాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు రిజిస్టర్ ఆఫీస్ చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూములతో పాటు ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాల నుంచి తొలగించిన భూముల లిస్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి కలిసి కుట్ర చేస్తున్నారని.. తప్పు వారు చేసి అధికారులపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.' అధికారులూ జాగ్రత్త.. మీరు తప్పు చేస్తే రేపు మీరే బలవుతారు. మీ కమీషన్ల కోసం పెన్ను పోటుతో ప్రజల జీవితాలను బలి చేయొద్దు. రేపు ఎప్పుడు అసెంబ్లీ పెట్టినా నిషేధిత భూములపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీస్తుంది..

ప్రజలకు అండగా ఉంటుంది.

### ఆ భూములను లాక్కుంటే..

# చూస్తూ ఊరుకోం..

## రేవంత్ సర్కార్‌కు కవిత వార్నింగ్



**హైదరాబాద్, ఆగస్టు 18 :** తాము అధికారంలోకి వస్తే 'భూలక్ష్మి' పేరుతో పేదలకు భూమి పంపిణీ చేస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. పేదల భూములను రేవంత్‌రెడ్డి సర్కార్ లా క్కుంటే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. ఈరోజు (మంగళవారం ) హైదరా బాద ్‌లోని బంజారాహిల్స్ టీఆర్ఎస్ కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పినా.. ఆచరణలో మాత్రం సామాజిక న్యాయం ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు.విజయశాంతి లాంటి ఉద్యమకారులను పక్కన పెట్టి.. మంత్రి పదవి ఇవ్వకుండా ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టారని కవిత పేర్కొన్నారు. ప్రభుత్వం నియమించిన అడ్వైజర్ల జీతాల విషయంలోనే సామాజిక న్యాయం ఎందుకు కనిపించట్లేదని నిలదీశారు. రేవంత్‌రెడ్డి చెప్పేది సామాజిక న్యాయం.. కానీ ఆచరణలో మాత్రం ఆటవికా న్యాయమా..? అని ప్రశ్నించారు. అప్పర్ క్లాస్ మాట్లాడితే ఓ రకమైన చర్యలు.. కురిపించారు.

# ప్రజల ఆస్తి హక్కులకు పూర్తి రక్షణ కల్పిస్తాం

## : సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 18:** ప్రజల ఆస్తి హక్కులకు పూర్తి రక్షణ కల్పిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో 22- ఏ నిషేధిత భూములపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. 22-ఏ జాబితాలో ఉన్న ప్రైవేటు భూములపై 2 రోజుల్లో విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ప్రైవేటు భూమి అని తేలితే వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తామని ప్రకటించారు.జిల్లాల వారీగా 22-ఏ భూములపై సమగ్ర పరిశీలన చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. తప్పులు లేని తుది జాబితా రూపొందించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు భూముల్లో ఒక్క అంగుళానికి కూడా ఇబ్బంది రానివ్వమని అన్నారు. భూ హక్కుల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.భూముల విషయంలో



దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించొద్దని ప్రజలకు సూచించారు. పుకార్లు, కట్టుకథలను నమ్మొద్దని ప్రజలకు స్పష్టం చేశారు. అనంతరం 22-ఏ భూముల జాబితాపై జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం..

**అమరావతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శా తం, పట్టణ ప్రాంతాలలో 33.1 శాతం రిజర్వే షన్లు కల్పిం చాలని ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయించారు. అలాగే మేయర్లకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ మంగళవారం జరిగింది. ఈ భేటీలో 55కి పైగా అంశాలపై చర్చించిన మంత్రివర్గం.. పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఆర్థిక సంఘం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 16 వేల 500 కోట్ల రూపాయలు నిధులు రావాల్సి ఉంది. ఈ నిధులు మురిగిపోకుండా



ఉండాలంటే స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ నెలలోగా ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. అలాగే మేయర్‌ను ప్రజలే నేరుగా ఎన్నుకునేలా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. వీటితో పాటుగా కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో అక్షత్ గ్రీన్ టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంటుతో పాటు డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటుగా కాకినాడ, సూర్యలంక, తిరుపతి, కేశరపల్లిలో స్టార్ హోటల్స్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.గ్రీన్ కార్డు ఉన్నా వీడని కష్టాలు.. 27 ఏళ్లుగా అమెరికాలో ఉం టున్న తెలుగు సంతతి మహిళ నిర్బంధంవాడపల్లి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# భారత్ ఎన్నికల విధానంపై ట్రంప్ ప్రశంసలు..

### అమెరికాలోనూ తప్పనిసరి ఓటర్ ఐడీకి పట్టు..



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్ ఎన్నికల విధానాన్ని ప్రస్తావి ంచారు. అమెరికాలో ఓటర్ల గుర్తింపు నిబం ధనలను కఠి నతరం చేయాలని కోరుతూ, భార త్‌లో అమ లవుతున్న ఓటర్ గుర్తింపు విధానాన్ని ఉదా హరణగా చూపించారు. అమెరికా ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డు, పౌరసత్వ ధ్రువీకరణను తప్పనిసరి చేసే 'సేవ్ అమెరికా చట్టం'ను ఆమోదించాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు భారత్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇటీవల అమెరికా ఎన్నికల విధానంపై తమను ప్రశ్నించారని ట్రంప్ తెలిపారు. చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు పత్రం లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తున్నారని జ్ఞానేశ్ కుమార్ అడిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో సుమారు 64.6 కోట్ల మంది ఓటర్లు పాల్గొన్నారని ట్రంప్ పేర్కొన్నారు. వారిలో ఒక శాతం కంటే తక్కువ మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని, ప్రతి ఓటరుకూ చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు పత్రం అవస రమైందని ఆయన అన్నారు. ఈ విధానాన్ని అమెరికాలోనూ అమలు చేయాల్సిన అవసరం ఉం దని ట్రంప్ అభిప్రాయపడ్డారు అమెరికాలో ఎన్నికల నమోదుకు పౌరసత్వ ధ్రువీకరణ, ఎన్నికల్లో ఓటు వేసేం దుకు దేశవ్యాప్తంగా గుర్తింపు పత్రం తప్పనిసరి చేయడం,ఉన్నాయి .

# క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- దిర్సంపల్లి బడిలో విద్యార్థులకు ఉచితంగా విద్యా సామగ్రి పంపిణీ
- అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం
- ఎంఈఓ వెంకట్, సర్పంచ్ విజయలక్ష్మి




**దోమ, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకుని పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దోమ ఎంఈఓ వెంకట్, దిర్సంపల్లి గ్రామీణ సర్పంచ్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి ప్రాథమిక పాఠశాలలో 'అంకిత స్వచ్ఛంద సంస్థ' జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, చెప్పులు మరియు మ్యాట్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుతో పాటు మంచి నడవడిక, సామాజిక బాధ్యతను పెంపొందించుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందిస్తూ ప్రోత్సహిస్తున్న 'అంకిత' స్వచ్ఛంద సంస్థ సేవా నిరతిని వారు ప్రత్యేకంగా అభినందించారు.

**మండలానికి 5 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరు.**

దోమ మండలంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎంఈఓ వెంకట్ తెలిపారు. మండలంలో కొత్తగా ఐదు ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరయ్యాయని, దీనివల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం రూప్ సింగ్, ప్రధానోపాధ్యాయులు కేశవులు, ఉప సర్పంచ్ తిరుపతయ్య, మాజీ సర్పంచ్ శాంతకొండారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శిరీష హన్మంతు, గ్రామస్థులు వెంకట్ రాములు, రాములు గౌడ్, హైమద్ పటేల్, అఖిల్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమయపాలనకు తూట్లు విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం

- అవినీతి అక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి
- పంచాయతీ కార్యదర్శిపై విచారణ చేపడతాం.. ఎంపిఓ కరీం




**పరిగి, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూప్‌ఖాన్‌పేట్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆమె విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల మధ్యలో కార్యాలయానికి రావడం, మళ్లీ 2 నుండి 3 గంటల మధ్యలో తిరిగి వెళ్ళటం అలవాటుగా మారిందని, గ్రామస్తుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఏ చిన్న పనికి, ఏ ఫైలుపైన సంతకం కావాలన్నా లంచం ఇస్తేనే తప్ప పనులు కావడం లేదని స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక ఉన్న కారణాలపై గ్రామస్తుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అవినీతికి పాల్పడుతున్న సదరు కార్యదర్శిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శిపై వస్తున్న ఆరోపణలపై స్పందించిన - ఎంపీ ఓ**

రూప్‌ఖాన్‌పేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై వస్తున్న వరుస అవినీతి, అక్రమాల ఆరోపణలపై పైఅధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని పరిగి మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) కరీం స్పష్టం చేశారు. సమయపాలన పాటించకపోవడం, లంచాలు డిమాండ్ చేయడంపై వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. బాధ్యులపై విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, విధుల్లో అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆర్టీసీ బస్టాండ్ వెనకాల ఇష్టానుసారంగా వాహనాల పార్కింగ్

- బస్సు తిప్పాలన్నా, బయటకు తీయాలన్నా డ్రైవర్ల అవస్థలు..
- చిన్న గీత పడితే దాడికి తెగబడుతున్న వాహనదారులు
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు






**పరిగి, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** బస్టాండ్ ప్రాంగణంలో అధికారికంగా వాహనాల పార్కింగ్ స్థలం ఉన్నప్పటికీ, కొంతమంది వాహనదారులు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులు తమ వాహనాలను రోడ్డుపైనే అడ్డదిడ్డంగా నిలిపివేస్తున్నారు. బస్టాండ్ వెనుక భాగంలో బస్సులు రాకపోకలు సాగించే మార్గంలో కార్లు, బైక్‌లను ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయడంతో బస్సులను తిప్పడం డ్రైవర్లకు పెద్ద సవాలుగా మారింది. వికారాబాద్ జిల్లా పరిగి ఆర్టీసీ బస్టాండ్ వద్ద పరిస్థితి రోజురోజుకూ దారుణంగా తయారవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలపడంతో బస్సులు లోపలికి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఇరుకైన ఆ మార్గంలో బస్సులను బయటకు తీసే సమయంలో ప్రమాదవశాత్తు పక్కన అడ్డంగా ఉన్న వాహనాలకు చిన్న గీత పడినా సరే, సదరు వాహనదారులు డ్రైవర్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడులకు సైతం తెగబడుతున్నారని కొందరు డ్రైవర్లు వాపోతున్నారు.

**అధికారుల నిద్రమత్తు.. ప్రశ్నిస్తున్న ప్రజలు.**

కళ్లముందే ఇన్ని ఘోరాలు జరుగుతున్నా, బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా ఆర్టీసీ అధికారులు, స్థానిక పోలీసు అధికారులు మాత్రం కనీసం పట్టించుకోకపోవడం దారుణం. "పార్కింగ్ మాఫియా" లేదా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వాహనదారుల పట్ల అధికారులు ఎందుకు ఇంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు పోలీసులకు ఈ అవస్థలు కనిపించడం లేదా లేక తెలిసి కూడా కళ్లు మూసుకుని నిద్ర నటిస్తున్నారా అని డ్రైవర్లతో పాటు ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వెంటనే చర్యలు తీసుకోకపోతే అంతే..**

ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ ఆవరణలోని వెనుక భాగంలో విచ్చలవిడిగా, అక్రమంగా వాహనాలు నిలిపే వారిపై నో-పార్కింగ్ చలాన్లు విధిస్తూ, కఠిన చర్యలు తీసుకోవాలి. అడ్డంగా ఉన్న వాహనాలను టోయింగ్ చేసి, డ్రైవర్లకు స్వేచ్ఛగా బస్సులు నడిపే వాతావరణాన్ని కల్పించాలని తీవ్రస్థాయిలో కోరుతున్నారు. లేనిపక్షంలో ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే దానికి అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. బస్టాండ్ వెనుక భాగంలో మళ్లీ వాహనాలు పార్క్ చేయకుండా కఠిన చర్యలు తీసుకో వాలని ఆర్టీసీ డ్రైవర్లు, ప్రయాణికులు, పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పాలిటెక్నిక్ విద్యను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావద్దు

- జీఓఎంఎస్ నెం.97 నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి
- జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



**రంగారెడ్డి, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి--యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి ప్రభుత్వం జారీ చేసిన జీఓఎంఎస్ నెం.97 నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు, విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నడిచే యూనివర్సిటీ పరిధిలోకి పాలిటెక్నిక్ కళాశాలలను తీసుకెళ్లడం వల్ల భవిష్యత్‌లో పేద, మధ్యతరగతి మరియు గ్రామీణ ప్రాంత విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల సాంకేతిక విద్యా వ్యవస్థ స్వతంత్రత దెబ్బతినడమే కాకుండా, డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై తీవ్ర అనిశ్చితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా జీఓఎంఎస్ నెం.97ను రద్దు చేయడంతో పాటు పాలిటెక్నిక్ విద్య స్వతంత్రతను కాపాడాలని స్పష్టం చేశారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, ఆధునిక ల్యాబ్‌లు, సరికొత్త పరికరాలను అందు బాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదం డ్రులు, అధ్యాపకులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే సాంకేతిక విద్యపై ఎలాంటి నిర్ణయా లైనా తీసుకోవాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిగిలో గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

- బిహార్ నుంచి పరిగికి గంజాయి రవాణా.. నిందితుల అరెస్టు
- 1.1 కేజీల గంజాయి, స్కూటీ స్వాధీనం చేసుకున్న పోలీసులు
- యువతే లక్ష్యంగా గంజాయి దందా..
- వివరాలు వెల్లడించిన సీఐ కొండల్ రెడ్డి




**?పరిగి, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ, విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను పరిగి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు ఒక కేజీ వంద గ్రాముల గంజాయితో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండల్ రెడ్డి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పరిగి పట్టణ పరిధిలోని జింకన్న మైదానం ప్రాంతంలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల సమయంలో కొందరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి గంజాయిని సేవిస్తూ, ఇతరులకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై జింకన్న మైదానం వద్ద రహస్యంగా కాపు కాశారు. కొద్దిసేపటికి ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఒక సంచిని పట్టుకుని మైదానంలోకి వచ్చారు. మైదానంలో కాపు కాసిన నిఘా సిబ్బంది చాకచక్యంగా వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. వారు తెచ్చిన సంచిని నిశితంగా తనిఖీ చేయగా, అందులో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన ఒక కేజీ వంద గ్రాముల గంజాయి బయటపడింది.

**నిందితుల వివరాలు**

పోలీసుల ప్రాథమిక విచారణలో పట్టుబడిన నిందితుల వివరాలు మొదటి నిందితుడు తన్వీర్ అహ్మద్ (26). ఇతను బిహార్ రాష్ట్రం, తూర్పు చంపారన్ జిల్లా, మోతీహారి పరిధిలోని మతియా జీరత్ ప్రాంతానికి చెందినవాడు. ప్రస్తుతం పరిగి పట్టణంలోని కేఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో నివాసముంటూ విద్యుత్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రెండవ నిందితుడు మహ మ్మద్ ఉమర్ (24). ఇతను పరిగి పరిగి పట్టణం పరిదిలోని ఎర్రగడ్డపల్లికి చెందినవాడు కాగా, ప్రస్తుతం బాహర్ పేటలో నివాసముంటూ అంత ర్జాల సాంకేతిక నిపుణుడిగా పనిచేస్తున్నాడు. ?మూడవ నిందితుడు అబ్దుల్ కలీమ్ (26). ఇతను పరిగి పరిగి పట్టణం సుల్తాన్ నగర్ నివాసి వృత్తిరీత్యా విద్యుత్ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు.

**అక్రమ సంపాదనకు అలవాటుపడి గంజాయి దందా..**

పోలీసుల సమగ్ర విచారణలో ఈ ముఠా అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు ఎంచుకున్న తీరు బయటపడింది. మొదటి నిందితుడైన తన్వీర్ అహ్మద్ తరచూ తన స్వగ్రామమైన బిహార్ రాష్ట్రానికి వెళ్తూ, అక్కడి నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి పరిగికి తీసుకువచ్చేవాడు. ఆ గంజాయిని ఇక్కడ స్థానికంగా ఉండే రెండవ, మూడవ నిందితులైన మహమ్మద్ ఉమర్, అబ్దుల్ కలీమ్‌లకు ఎక్కువ ధరకు విక్రయించేవాడు. అనంతరం ఎ2, ఎ3 లుగా ఉన్న నిందితులు ఆ గంజాయిని పట్టణంలోని యువతకు, విద్యార్థులకు మరింత ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమ లాభాలు గడించేవారు. వచ్చిన డబ్బుతో స్వయంగా గంజాయి సేవిస్తూ జలసాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారని విచారణలో నిందితులు అంగీకరించారు.

**పోలీసుల హెచ్చరిక..** ఈ సందర్భంగా సీఐ కొండల్ రెడ్డి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్ర యాలు, వినియోగంపై ఉక్కుపాదం మోపు తామని హెచ్చరించారు. గంజాయిని విక్ర యించినా, సేవించినా చట్టప్రకా ం కఠిన చర్య లు ఉంటాయని, నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ?పరిగిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి







- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

**రంగారెడ్డి, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ?10,814 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) రంగారెడ్డి జిల్లా కమిటీ కోరింది. అలాగే విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసి వేధిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ?ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ నిధులను విడుదల చేస్తామని తెలిపినప్పటికీ, ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిధులు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై మోపడం సరికాదన్నారు. ఫీజులు చెల్లించలేదనే నెపంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, టీసీలు, మెమోలను కళాశాలలు నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్న త చదువులకు, ఉద్యోగావకాశాలకు దూరమ య్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి నిబంధనలు లేకుండా అందజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సర్టిఫికెట్లను నిలిపి వేసే విద్యాసంస్థలపై చర్యలు తీసుకుని, వసూ లు చేసిన రుసుములను తిరిగి ఇప్పించాలని సూచించారు.

ప్రతి విద్యాసంవత్సరం ప్రారం భంలోనే నిధులు విడుదలయ్యేలా ఒక వ్యవస్థ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనా న్నరు. విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఎస్ఎ ఫ్ఐ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్, నాయకులు తనిష్క్, అభినవ్, రుద్రాక్ష, సాయి హర్ష, నిహారిక, రామ్ చరణ్, తరుణ్, రాజేష్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో విద్యార్థులకు టీహబ్ ప్రతినిధులతో శిక్షణ



**హనుమకొండచౌరస్తా:** కాకతీయ విశ్వవిద్యాలయ కే-హబ్ ఆధ్వర్యంలో ఎంపికైన విద్యార్థులకు టీ-హబ్ ప్రతినిధులతో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహించారు. కే-హబ్ డైరెక్టర్ ఆచార్య టీ సవితా జ్యోత్స్నసారథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టీ-హబ్ ప్రతినిధి బాల మురళి భాస్కరన్ విద్యార్థులకు స్టార్టప్ మెంటార్‌షిప్, ఐడియా జనరేషన్, ఐడియా వ్యాలిడేషన్ తదితర అంశాలపై ఆచరణాత్మక శిక్షణ అందించారు. విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా ఎలా మలచుకోవాలి, ఒక ఆలోచనలోని కొత్తదనం, సృజనాత్మకత, సాధ్యాసాధ్యాలను ఎలా గుర్తించాలి అనే అంశాలను వివిధ ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు స్టార్టప్‌లు, వ్యాపార ఆలోచనలకు సంబంధించిన పలు ప్రశ్నలను అడగగా, టీ-హబ్ ప్రతినిధులు వాటిని నివృత్తి చేశారు. ఆలోచనలను గుర్తించి, వాటికి సమర్థవంతమైన రూపకల్పన చేసి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకునే విధానాలపై అవగాహన కల్పించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇలాంటి 15 శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కే-హబ్ డైరెక్టర్ సవితా జ్యోత్స్న తెలిపారు. ఈ శిక్షణల ద్వారా విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం, అంకుర సంస్థల స్థాపనపై అవగాహన, సృజనాత్మక ఆలోచనా శక్తి మరింత పెంపొందుతుందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో కే-హబ్ సంయుక్త సంచాలకులు సిద్ధు, కిరణ్ పాల్గొన్నారు.

# రేవంత్ సర్కారు ప్రజల ఆస్తులకు
## 22ఏ తో సంకెళ్లేసింది బీఆర్ఎస్




**హైదరాబాద్** హైదరాబాద్ లో లక్షల కోట్ల విలువైన ప్రజల ఆస్తులకు రేవంత్‌రెడ్డి సర్కారు '22 తో సంకెళ్లు వేసిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. సామాన్యుల ఆస్తులను, దశాబ్దాలుగా ఉంటున్న కాలనీలను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలోకి నెట్టి, సామాన్యుడి కాళ్ల కింద నేలను లాక్ చేశారని మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఆస్తులు అమ్ముకోలేక, కనీసం బ్యాంకులో కుదువపెట్టి అప్పు తెచ్చుకోలేక ప్రజలు విలవిల్లాడుతున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ప్రజల ఆస్తులను బందీ చేసిన ఈ తుగ్లక్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తాము అండగా నిలబడుతామని అన్నారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితులకు వారి ఆస్తులను ఇప్పిస్తామని చెప్పారు.


# 22న ఓరుగల్లు జనసైనికుల
# ఆత్మీయ సమావేశం




**హనుమకొండ చౌరస్తా:** జనసేన పార్టీ జిల్లా ముఖ్య నాయకులు గాదె పృథ్వీ, పద్మజాదేవి, గడ్డం రాకేష్ మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ నెల 22న హనుమకొండ కేంద్రంగా జరగనున్న ఓరుగల్లు జనసైనికుల ఆత్మీయ సమావేశం పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో జనసైనికులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంట్ సెగ్మెంట్ల జనసైనికులతో హనుమకొండ కేంద్రంగా ఈనెల 22 శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో వరంగల్ జిల్లా సమస్యలపై జనసేన పోరాటం చేసిందని, రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ ప్రజాసమస్యలపై మరింత చురుగ్గా పోరాడుతామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో జనసేన జెండా ఎగరడం ఖాయం అని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక జనసైనికుడు హాజరై విజవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా నేతలు అమంచ సునీల్, శివకోటి, రవితేజ, మెడిద ప్రశాంత్‌రెడ్డి, అనుదీప్, బర్ల శివ, బయ్య పద్మావతి, నాగమణి, ఫరీద్, డేవిడ్, రంజిత్, బండి నాగరాజు, మధుసూదన్, నాగేంద్ర పాల్గొన్నారు.

# మీ కోసం జనతాగ్యారేజ్ తలుపులు
# తెరిచే ఉంటాయ్ హరీష్‌రావు



**హైదరాబాద్** మీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుం చి విడిపించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా, కష్టార్జితంతో సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో ఉంటే ఫోన్ చేయాలంటూ ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చిందని, అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదని హరీశ్‌రావు చెప్పా రు. ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నంబర్ పని చేయకపోయినా మా జనతా గ్యారేజ్ (తెలం గాణ భవన్) తలుపులు మీకోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. మూసిపరివాహక ప్రాంతంలోని ఇండ్లను హైడ్రా కూలగొట్టే ప్రయత్నం చేసినప్పుడు జన తా గ్యారేజ్ తలుపు తట్టారని, అప్పుడు వాళ్లకు న్యాయం చేశామని అన్నారు. అదేవిధంగా నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# పెద్ది విగ్రహాన్ని కూల్చడం అమానుషం
## బీఆర్ఎస్ నాయకులు




**హనుమకొండ చౌరస్తా:** దివంగత నేత తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని కూల్చడాన్ని నిరసిస్తూ చలో నర్సంపేట నిర్వహించాలని వరంగల్ పశ్చిమ బీఆఆర్ఎస్ నాయకులు పిలుపు ఇచ్చారు. దీనిలో భాగంగా ముందస్తుగా వారిని అరెస్టు చేసి హనుమకొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ప్రైవేట్ స్థలంలో ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రభుత్వ అండదండలతో మున్సిపల్, పోలీసులను అడ్డుపెట్టుకొని విగ్రహాన్ని కూల్చివేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను జిల్లావ్యాప్తంగా అరెస్టు చేసి , గృహనిర్బంధాలు చేస్తున్నారని, ప్రజాపాలన పేరుతో దౌర్జన్యాలు చేస్తున్నారని, దివంగత నేత విగ్రహంపై ఇంత అరాచకాలు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ నేత విగ్రహం పెట్టుకునే హక్కు ఉందని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వారు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ పార్టీ పశ్చి మ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్, మైనార్టీ కమిషన్ మాజీ సభ్యులు జూని దర్శన్‌సింగ్, 4వ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కంజర్ల మనోజ్‌కుమార్, బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ మాజీ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంద శ్యామ్, పుష్పలత, బీఆర్ఎస్వీ నాయకులు రాసురి రాజేష్ ఉన్నారు.

# ఇది టోల్ ఫ్రీ నెంబర్ కాదు టోల్ ఫీ నెంబర్
## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైవేల మీద వాహనాలకు టోల్ ఫీజు వసూలు చేసినట్లుగానే ప్రభుత్వం 1800 599 4788 టోల్ ఫ్రీ నెంబర్ ప్రవేశపెట్టి కమీషన్లు దండుకుంటోందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. 22ఏ కింద బ్లాక్ లిస్టులో పెట్టిన ఆస్తులకు సంబంధించి సర్కారు ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టింది. కష్టార్జితమైన ఆస్తులు కూడా కొన్ని పొరపాటున బ్లాక్ లిస్టులో ఉన్నాయని, టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే వాటిని బ్లాక్ లిస్టు నుంచి తీసేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అయితే ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయగానే మాకు 30% ఇస్తే తీసేస్తామని డీల్ చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు నేరుగా డబ్బులు సంపాదించుకోవడానికే ఈ నెంబర్ పెట్టారని ఆరోపించారు. 22-ఖా తీసుకొచ్చి ఆస్తులను, ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టింది మీరే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని మండిపడ్డారు. తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లను కూడా 22-ఖా లోకి తీసుకొచ్చారని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకే కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని ఆరోపించారు. ఇంతకుముందు కలెక్టర్లకు, ఎమ్మార్వోలకు తెలియకుండా పొంగులేటి భూభారతిలో 22 వేల ట్రాన్సాక్షన్స్ చేశాడన్నారు. అయితే దాని గురించి ఇప్ప టివరకు మాట్లాడలేదని చెప్పారు.

## రాంపూర్ ఊరచెరువు వద్ద
# వ్యక్తి దారుణ హత్య

**ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలోని ఊరచెరువు వద్ద ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని గొంతు కోసి, కత్తితో పొడిచి హత్య చేసినట్లు ఘటన స్థలంలో ఆనవాళ్లు కనిపించాయి. మంగళవారం ఉదయం జరిగిన ఘటన రాంపూర్ గ్రామంలో కలకలం రేపుతోంది. కాగా ఘటన స్థలానికి చేరుకున్న ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన పోలు వెంకటేశ్వర్లు (45)గా పోలీసులు గుర్తించారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నువ్వు లేని రోజు చూడు ఎంత అరాచకమోపెద్ది విగ్రహం వద్ద
# కన్నీటి పర్యంతమైన సుదర్శన్ రెడ్డి సతీమణి



**వరంగల్ జిల్లా** నర్సంపేటలో అర్ధరాత్రి దొంగ చాటుగా కాం గ్రెస్ సర్కార్ పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొల గించడంతో వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని ఆయన స్వగృహం వద్ద విషాద వాతావరణం నెలకొంది. సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్న విగ్రహం వద్ద రోదిస్తూ భావోద్వేగానికి గుం ˇయ్యారు. భర్తను తలచుకొని కన్నీటి పర్యం తమవుతూ "నువ్వు లేని రోజు చూడు.. ఎంత అరాచకమో" అంటూ విలపించారు. ఆమె రోదించిన తీరు అక్కడున్న వారిని కలచి వేసింది. కుటుంబం గురించి కాకుండా ఎప్పు డూ ప్రజల గురించే ఆలోచించిన వ్యక్తి విగ్రహం తొలగించడం తట్టుకోలేకపోతున్నా మని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మేము ఎక్కడో బయట చౌరస్తాలో పెట్టలేదు.. అభిమానంతో ఒక వ్యక్తి ప్రైవేట్ స్థలంలో చిన్న విగ్రహం ఏర్పాటు చేశాడు. ఈరోజు దొంతి మాధవరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆ విగ్రహాన్ని కూల్చివేయడం బాధాకరమన్నారు. కాగా, రాత్రి 3 గంటలకు.. 1500 మంది పోలీసుల పహారా మధ్య దొంగచాటుగా దివం గత తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువె త్తుతు న్నాయి. ఉద్యమకారుడి విగ్రహాన్ని అర్ధ రాత్రి భారీ బందోబస్తు మధ్య తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు రాజకీ యాలకు పరాకాష్ట అని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇక్కడితో ఆగని పోలీసులు వరంగల్ జిల్లా నర్సంపేటలో బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. నల్లబెల్లిలోని పెద్ది నివాసం చుట్టూ 400 మంది పోలీసుల మోహరి ంచారు. దీనిపైబీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమ న్నాయి. ఇది ప్రజాస్వామ్య పాలనా లేక రేవం త్ రెడ్డి సర్కార్ సాగిస్తున్న దమన కాండా విగ్ర హాన్ని దొంగచాటుగా తొలగించినంత మాత్రా న ప్రజల గుండెల్లో పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఉన్న అభిమానాన్ని ఎప్పటికీ చెరిపివేయలేరు. కాంగ్రెస్ సర్కార్ కక్ష సాధింపులకు తెలంగాణ ప్రజలేతగినబుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# మంత్రి జూపల్లి ముందే బాడకావ్ అంటూ
## బూతులు తిట్టుకున్న కాంగ్రెస్ నాయకులు




**ఆదిలాబాద్ జిల్లా:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పీఏసీసమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ముందే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డిగొడవపడ్డారు. మంత్రి సమక్షంలోనే బాడకావ్ అంటూ సదరు కాంగ్రెస్ నాయకులు బూతులు తిట్టుకోవడంతో నివ్వెరపోవడం మంత్రి వంతయింది. పీఏసీ సమావేశానికి అల్లూరి సంజీవరెడ్డి ఎలా హాజరు అవుతాడని కంది శ్రీనివాస్ రెడ్డి వర్గం అడ్డుకుంది. దీంతో ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలను సముదాయించారు. పంచాయితీ కాస్తా హైకమాండ్ దృష్టికి వెళ్లడంతో ఇరువురికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని ఏఐసీసీ కార్యదర్శి హెచ్చరించారు.

## సిరిసిల్లలో భారీ అగ్నిప్రమాదం యూపీకి చెందిన కార్మికుడు మృతి

**సిరిసిల్ల టౌన్ :** రాజన్న సిరిసిల్లజిల్లా కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పెద్దూరు శివారులోని మహాలక్ష్మి ఫర్నిచర్ దుకాణంలో మంగళవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా 3 ఫైర్ ఇంజన్లతో సిబ్బంది దాదాపు మూడు గంటలకు పైగా శ్రమించి మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో రాత్రి దుకాణంలో నిద్రించిన ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన ఒక కార్మికుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న డీఎస్పీ నాగేంద్ర చారి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. డెడ్‌బాడీని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

దాదాపుగా 40 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు దుకాణ యజమాని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# శ్రావణమాసం చిన్న జాతర
## కొబ్బరికాయల విక్రయ హక్కులు వేలం



**కుల్కచర్ల, ఆగస్టు 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలం, బండ వెల్కిచర్ల గ్రామంలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చిన్న జాతరను పురస్కరించుకొని ముందస్తు ఏర్పాట్లు వేగవంతం చేశారు. జాతర సందర్భంగా సెప్టెంబర్ 4 నుండి 13 వరకు ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కులకై నిర్వహించిన బహిరంగ వేలం పాట ముగిసింది. ఈ వేలం పాటలో బండ వెల్కిచర్ల గ్రామానికి చెందిన బి. శివప్రసాద్ (తండ్రి: శివుడు) రూ. 2,73,000 (రెండు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలు) పాడుకొని అత్యధిక ధరకు విక్రయ హక్కులను దక్కించుకున్నారని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు.

కోట్ల మైపాల్ రెడ్డి, కార్యనిర్వ హణాధికారి జి. బాలనర్సయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు ప్రణ ీత్ కుమార్, గ్రామ సర్పంచ్ మడుగు శ్రీన య్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు దశరథం, పాండు శర్మల తో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బుధవారం, ఆగస్టు 19, 2026
తెలంగాణ దైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక



# స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024
## ఫలితాలే రిపీట్ అవుతాయి బీజేపీ ఎమ్మెల్యే



**విశాఖపట్నం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024 ఫలితాలే రిపీట్ అవుతాయని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్ రాజు జోస్యం చెప్పారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కూడా కూటమి కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి డబుల్ స్టాండ్ ప్లే చేస్తున్నారని మండిపడ్డారు.
శాసనమండలికి వైసీపీ ఎమ్మెల్సీలు వస్తున్నారు.. కానీ శాసనసభకు దుమ్మా కొడుతున్నారని తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్ను ఎవరో మిస్ గైడ్ చేస్తున్నారని అన్నారు. వైసీపీని నాశనం చేయడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే .. అసెంబ్లీకి వస్తానని జగన్ చెప్పడం సరికాదని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీకి వస్తే తనకు మాట్లాడే సమయం ఇవ్వరని వైఎస్ జగన్ ఊహాజనితమైన భావనలో ఉన్నారన్నారు. అసెంబ్లీలో తమ సమయం కూడా.. మీకే ఇస్తామని జగన్మోహన్ రెడ్డికి ఆఫర్ కూడా ఇచ్చామని గుర్తు చేశారు. అయినా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రాలేదని అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అరాచకాలు ఉండవని ఆయన కుండబద్దలు కొట్టారు. .. దయచేసి అసెంబ్లీకి రావాలని జగన్కు స్పష్టం చేశారు. అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలకు.. ప్రజలు ఎందుకు ఓటు వేయాలంటూ బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు సందేహం వ్యక్తం చేశారు.

# టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడి
## కల్తీ ఖోవా గుట్టురట్టు

● 174 కిలోల సరుకు స్వాధీనం, నిందితుడు అరెస్ట్




**తాండూర్, ఆగస్టు 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** కల్తీ ఖోవా అక్రమ రవాణా గుట్టురట్టు 174 కిలోల నాసిరకం స్వీట్లు స్వాధీనం, నిందితుడి అరెస్ట్,వికారాబాద్ జిల్లాలో కల్తీ ఆహార పదార్థాల అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మంగళవారం తాండూర్ లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భారీగా కల్తీ ఖోవాను తరలిస్తున్న ఒక వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.?రాజస్థాన్ రాష్ట్రం నాగౌర్ జిల్లా ఉంచెరియా గ్రామానికి చెందిన రుపారామ్ అనే వ్యక్తి జహీరాబాద్‌లోని పాష్టాపూర్ కాలనీలో నివాసముంటూ కల్తీ ఆహార పదార్థాల దందాకు తెరలేపాడు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలతో తయారు చేసిన కల్తీ ఖోవాను ఆటోలో తాండూరు ప్రాంతానికి తరలిస్తుండగా, విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా బృందం దాడి చేసి పట్టుకున్నారు.?ఈ తనిఖీల్లో నిందితుడి వద్ద నుండి 160 కిలోల కల్తీ ఖోవా, 14 కిలోల కలకండ్ సహా మొత్తం 174 కిలోల నానా రకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.34, 800 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రవాణాకు ఉపయోగిస్తున్న ఆటోను కూడా జప్తు చేశారు.ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మార్కెట్లలో లేదా పరిసర ప్రాంతాల్లో కల్తీ పదార్థాల అమ్మకాలు జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. స్వాధీనం చేసుకున్న సరుకుతో పాటు నిందితుడిని తదుపరి చర్యల నిమిత్తం తాండూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

# పొగాకు రైతులకు మెరుగైన ధర లభించేలా
## ప్రభుత్వం చర్యలు మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** పొగాకు రైతులకు మెరుగైన ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లలో సానుకూల పురోగతి సాధించినట్లు తెలిపారు.
ఇప్పటి వరకు 117 వేలాలు పూర్తి.. సుమారు 60 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుతం ఎఫ్‌సీవీ పొగాకు సగటు ధర కిలోకు సుమారు రూ.210గా ఉందని పేర్కొన్నారు. ఇటీవలి రోజుల్లో రోజుకు 1.5 నుంచి 2 మిలియన్ కిలోల వరకు పొగాకు అమ్మకాలు జరుగుతున్నాయని వివరించారు.కొనుగోళ్ల వేగం పెరగడం.. 'నో–బిడ్' శాతం క్రమంగా తగ్గడం మంచి పరిణామం అని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. పొగాకు కొనుగోలు కంపెనీలు, ట్రేడర్లతో మరోసారి చర్చించామని తెలిపారు. కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని కంపెనీలు, ట్రేడర్లకు ఇప్పటికే స్పష్టమైన సూచన చేశామని వివరించారు.'నో–బిడ్స్'ను మరింత తగ్గించి రైతుల వద్దనున్న పొగాకు వేగంగా కొనుగోలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులకు లభించే సగటు ధర మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని కూడా కోరినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఉత్తరాంధ్ర జిల్లాలకు వర్ష సూచన



**అమరావతి:** రాగల మూడు గంటల్లో ఉత్తరాంధ్ర జిల్లాలకు మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని రాజధాని అమరావతిలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది.
ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, మార్కా పురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేప థ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమ త్తంగా ఉండాలని ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## హైకోర్టులో మీడియేషన్ సెంటర్
### ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్




**అమరావతి:** హైకోర్టులో మీడియేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్బిట్రేషన్ సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఏపీ పోస్టుల భర్తీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సత్వర న్యాయ సేవలు విస్తృతం చేయడం కోసం చర్యలు తీసుకోనున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు

# డీఎస్సీపై చర్చకు ఆహ్వానిస్తే తప్పించుకు
## తిరుగుతున్న జగన్ కేంద్ర మంత్రి



**కర్నూలు:** అసెంబ్లీలో డీఎస్సీ–2025పై చర్చకు రావాలని మంత్రి నారా లోకేశ్ ఆహ్వానిస్తే.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పించుకుని తిరుగుతున్నారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన నాయుడు ఎద్దేవా చేశారు. మంత్రి లోకేశ్ సవాల్ స్వీకరించి.. అసెంబ్లీలో చర్చకు రావాలని వైఎస్ జగన్‌కు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు సమీపంలో ఓర్వకల్లులో కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు మాట్లాడుతూ.. మెగా డీఎస్సీపై అసెంబ్లీలో చర్చకు లోకేశ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అసెంబ్లీకి వస్తే తన కుట్ర బయట పడుతోందనే భయంతో వైఎస్ జగన్.. చర్చకు రావడం లేదన్నారు. కూటమిపై దుష్ప్రచారం చేసి.. తన ఉనికిని కాపాడుకోవాలని వైఎస్ జగన్ చూస్తున్నారని విమర్శించారు. టీచర్లను లిక్కర్ షాపుల వద్ద నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీచర్లను చూస్తే వైఎస్ జగన్‌కి కోపం, కక్ష అని చెప్పారు.మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు లేకుండా.. పూర్తి పారదర్శకంగా వేలాది టీచర్ల పోస్టులు భర్తీ చేశామని కేంద్ర మంత్రి వివరించారు. ఏ ప్రభుత్వం చేయని టీచర్ ఉద్యోగాలు.. తాము భర్తీ చేశామని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావడానికి మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండేళ్లలోనే ఏపీలో ఊహించని అభివృద్ధి జరిగిందని రామ్మోహన నాయుడు తెలిపారు.
కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీలో వివిధ డ్రోన్ సంస్థలకు చెందిన సీఈవోలతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రోన్ సిటీకి దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రానుందని అన్నారు. అన్ని రంగాల్లో ఇప్పుడు డ్రోన్‌ల వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. దేశంలో 6 లక్షల డ్రోన్‌ల అవసరం ఉండగా.. ప్రస్తుతం 40 వేల డ్రోన్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ చూసి.. డ్రోన్ కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఓర్వకల్లులో 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ సిటీలో డ్రోన్ల తయారీ, ప్రొడక్షన్, శిక్షణ అన్ని ఉంటాయని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. డ్రోన్ శక్తిని వాటి పనితీరును ప్రధాని మోదీ గుర్తించారని చెప్పారు. మన టెక్నాలజీని ఉపయోగించి మనమే డ్రోన్ తయారు చేసి.. విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రధాని మోదీ సంకల్పించారని గుర్తు చేశారు.విదేశాల నుంచి డ్రోన్ల దిగుమతిని కేంద్రం నిషేధించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలోనే తొలి అతి పెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.
వివిధ డ్రోన్ కంపెనీలతో సమీక్ష నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసు కోంటామని తెలిపారు. 150 కంపెనీలకు చెం దిన డ్రోన్ సంస్థల ప్రతినిధులతో ఈ కార్య క్రమం నిర్వహిచడం పట్ల కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## గత ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యాయం
### టీడీపీనే అండగా నిలిచింది మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:** బీసీలకు తెలుగుదేశం పార్టీ హయాంలోనే న్యాయం జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఏపీ అసెంబ్లీలో బీసీ సాధికారత రిజర్వేషన్లపై మంత్రి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పార్టీ పెట్టాక బలహీన వర్గాలను అసెంబ్లీకి పంపారని.. స్థానిక సంస్థలలో 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 34 శాతం రిజర్వేషన్లను కల్పించారని గుర్తుచేశారు. గతంలో ఉన్న చట్టంలో మార్పు చేయాలంటే .. సవరణ చేయాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక బలహీనవర్గాలపై దాడులు చేశారని, దమనకాండ చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి టీడీపీకి అండగా ఉన్న వర్గం బీసీలు అని అన్నారు. అందుకే బీసీలపై వైసీపీ కక్ష కట్టిందని విమర్శించారు.
బలహీన వర్గాలకు అండగా ఉంటామని చెప్పి రిజర్వేషన్లను పెంచారని, అయితే చట్టాన్ని మార్పు చేయాల్సి ఉండగా అలా చేయకుండా కొత్త జీవో ఇచ్చారని గత ప్రభుత్వంపై మంత్రి మండిపడ్డారు. ఆ రిజర్వేషన్లు వద్దు అని చెప్పి వైసీపీ సానుభూతిపరుడితోనే కోర్టులో కేసులు పెట్టించారన్నారు. కోర్టులో ఎదురుదెబ్బ తగిలితే సుప్రీంకోర్టుకు వెళ్లలేదని... తద్వారా బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. నేడు కేబినెట్ సమావేశాన్ని ప్రత్యేకంగా పెట్టి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ల కల్పనపై చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీనవర్గాలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఆలయ ఉద్యోగాల్లో జోనల్ విధానం లేదు
### మెరిట్‌కే ప్రాధాన్యం మంత్రి ఆనం రామనారాయణ



**అమరావతి:** దేవాలయాల్లో అర్చకులు, వేద పండితులు, పరిచారకులు, ఇతర ధార్మిక సిబ్బంది నియామకాల్లో జోనల్ విధానం అమల్లో లేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో దేవాలయాల్లో ఉద్యోగాలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రధాన దేవాలయాల్లో అర్చకులు, వేద పండితుల నియామకాల్లో రాయలసీమకు అన్యాయం జరుగుతోందన్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని తెలిపారు. ఇటీవల భర్తీ చేసిన 344 పోస్టుల్లో 172 పోస్టులను రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన దేవాలయాల్లో భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, కాణిపాకం వంటి ప్రధాన దేవాలయాల్లో ఖాళీలను నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు.ప్రాంతంతో సంబంధం లేకుండా వేద, ఆగమ పరిజ్ఞానం, అర్హత, ప్రతిభ, మెరిట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రముఖ దేవాలయాలకు చెందిన వేద, ఆగమ పండితులను ఎంపిక కమిటీల్లో సభ్యులుగా నియమించి ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. సుమారు 1,400 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారని.. పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకటి, రెండు మార్కుల తేడాతోనూ ఎంపికలు జరిగాయని తెలిపారు. రాయలసీమ ప్రాంతం నుంచి 1,431 దరఖాస్తులు వచ్చాయని.. అర్హత సాధించిన వారిలో 172 మందికి అవకాశం లభించిందని ఆనం తెలిపారు. వేదం, సంస్కృతం, ఆగమ పరిజ్ఞానం వంటి అంశాల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక జరిగిందని అన్నారు.నిర్వ హించామని పేర్కొన్నారు.

# కోనసీమ జిల్లాలో దారుణం భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యాయత్నం



ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. భర్త భార్యను హతమార్చి అనంతరం ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. రాజానగరం సీఐ వీరయ్య గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాపేశ్వరానికి చెందిన మట్టపర్తి నాగబాబు(25)కు వేమగిరితోటకు చెందిన కుమారి(21)తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. నాగబాబు చక్ర ద్వారాబంధంలోని బీరువాలో కంపెనీలో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. వీరికి సంతానం లేకపోవడంతో కొద్ది రోజులుగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి ఈ క్రమంలో కుమారి తన అక్క వివాహానికి భర్తతో కలిసి వెళ్లింది.
వివాహ అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన దంపతులు ఎంతకు తలుపు తీయకపోవడంతో స్థానికులు వచ్చి తలుపులుకొట్టగా గొంతుకు గాయంతో నాగబాబు తలుపు తెరిచాడు. కుమారి అప్పటికే విగతజీవిగా పడి ఉంది. వెంటనే దంపతులిద్దరిని స్థానికంగా ఉండే ప్రైవేట్ దవాఖానకు తరలించగా కుమారి అప్పటికే చని పోగా నాగబాబు కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# దేశమంతా నాగుల పంచమి
## ఆ గ్రామంలో మాత్రం తేళ్ల పంచమి

**కర్ణాటక:** సోమవారం నాడు దేశమంతా నాగుల పంచ మి జరుపుకొంటే ఆ గ్రామంలో మాత్రం తేళ్ల పంచమి జరుపుకున్నారు. నాగుల పంచమి రోజున తేళ్ల పంచమి జరుపుకోవడం అక్కడ ఆనవాయితీగా వస్తున్నది. నారాయణపేట జిల్లాసరిహద్దుల్లో కర్ణాటక రాష్ట్రం లోని యాద్గిర్ జిల్లాలోగల గురుమిట్కల్ మండలం కందుకూరులో ఈ సంప్రదాయం కొనసా గుతున్నది. ఇక్కడ తేళ్లను దైవస్వరూపంగా భావిస్తూ ఏటా ప్రత్యేకంగా తేళ్ల జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కందుకూరు గ్రామ సమీపంలోని కొండపై ఉన్న కొండమవ్వ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని, అక్కడే ఉన్న తేళ్ల విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం కొండపై ఆలయ పరిసరాల్లోని ఏ చిన్న రాయిని తొలగించినా వాటి కింద తేళ్లు కనిపించాయి. తేళ్లను చేతితో తాకినా, పట్టుకున్నా అవి కుట్టకపోవడం అమ్మవారి దివ్యానుగ్రహమని భక్తులు విశ్వసిస్తారు. చిన్నారులు, యువత, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా భక్తులు తేళ్లను చేతుల్లోకి తీసుకుని, చేతులు, పొట్ట, ముఖం తదితర శరీర భాగాలపై పెట్టుకుని జాతరలో సందడి చేశారు. గుట్టపై ఉండే వాతావరణ పరిస్థితులు, వన మూలికల కారణంగా తేళ్లు కుట లేకపోతున్నాయని కొందరు విద్యావంతులు చెబుతున్నారు.



### ఆగస్టు 28 నుంచి ఫ్రీడం ఆఫ్ రిలీజియన్ యాక్ట్
#### మతమార్పిడులు నిరోధించేందుకేనన్న ప్రభుత్వం



బలవంతపు మత మార్పిడులను అడ్డుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని అమలు చేయనుంది. 'ద మహారాష్ట్ర ఫ్రీడం ఆఫ్ రిలీజియన్ యాక్ట్, 2026' పేరుతో రూపొందిన ఈ చట్టం ఆగష్టు 28 నుంచి అమలులోకి రానుంది. రాష్ట్ర వ్యాప్తంగా అమలు కానున్న ఈ చట్టంపై ప్రభుత్వం అధికారిక గెజిట్ విడుదల చేసింది. ఈ చట్టం గురించి ప్రభుత్వం చెబుతున్న వివరాల ప్రకారం రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులను ఈ చట్టంతో నిరోధించవచ్చు. ఒక వ్యక్తిని బలవంతంగా మతం మార్చడానికి ప్రయత్నించడం, లేదా అబద్ధపు హామీతో వేరే మతంలోకి మారేలా చేయడం, మతం మార్చే విషయంలో బలవంత పెట్టడం, అనుచితంగా ప్రవర్తించడం వంటివి ఈ కొత్త చట్ట ప్రకారం తీవ్రమైన నేరాలు. ఈ నేరానికిగాను గరిష్టంగా 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఉంటుంది.

## ఎలక్షన్ కమిషన్ నిర్దాక్షిణ్యంగా
### ఓట్లను తొలగించింది టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరు తో ఎన్నికల సంఘం తెలంగాణలో నిర్దాక్షి ణ్యంగా ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. సర్ ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమా వేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో బీఎల్‌వోలు ఎవరి ఇంటికీ వెళ్లలేదని ఆరోపించారు. పేదలు, వలస కూలీల ఓట్లనే ఎక్కువగా తొలగిం చారని విమర్శించారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉంద ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడ లాగే ఎన్నికల సంఘాన్ని కూడా తన జేబు సంస్థగా మార్చుకుందని చెప్పారు. 2002 నాటి ఓటర్ల జాబితాతో ముడిపెట్టకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అకారణంగా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించిందన్నారు. స్థానిక నగర గైడ్‌లను పరిశీలించడంమొత్తంగా 92 లక్షల ఓట్లను ఈసీ ప్రశ్నార్థకం చేసిందని అన్నారు. డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పువల్ల 2002 నాటి వివరాలు సరిగా లేవని చెప్పారు. లక్షల మంది ఓట్లు తొలగించి ప్రజాస్వామ్య దేశమంటే ఎలా అని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

# పిల్లలపై అభ్యంతరకర వీడియోలు చట్టాలను ఉల్లంఘిస్తే
## సేఫ్ హార్బర్ ప్రొటెక్షన్ ఉండదు మెటాకు కేంద్రం వార్నింగ్

పిల్లలపై అభ్యంతరకర, లైంగిక వీడియోలు (సీఎస్ఏఎం) విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే మెటాకు సేఫ్ హార్బర్ ప్రొటెక్షన్ ఉండదని కేంద్రం హెచ్చరించింది. ఈ విషయంలో ఎవరికైనా ఇదే రూల్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. సీఎస్ఏఎం అంశాన్ని మెటా తీవ్రంగా పరిగణిస్తుందని, తన ప్లాట్‌ఫాంలపై అక్రమ, చట్టవ్యతిరేక కంటెంట్‌ను నియంత్రించడానికి కృషి చేస్తుందని ప్రభుత్వం తెలిపింది. అలాగే, ఇండియాలోని భిన్న భాషలు, సంస్కృతికి అనుగుణంగా కంటెంట్ మోడరేషన్ చేయాలని మెటాకు సూచించింది మెటా ప్లాట్‌ఫాంలపై కంటెంట్‌ను అభివృద్ధి చేయడం, పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను నియంత్రించడంపై కేంద్రానికి, మెటాకు మధ్య చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున మెటాకు పలు సూచనలు అందాయి. సీఎస్ఏఎం కంటెంట్‌ను అరికట్టే విషయంలో మెటా బాధ్యతగా వ్యవ హరిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. చట్ట వ్యతిరేక, అభ్యంతరకర కంటెంట్‌ను గుర్తిం చడానికి మెటా మరిన్ని జాగ్రత్తలు తీసుకో నుంది. ఒక వేళ సీఎస్ఏఎం విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే వారికి అరెస్టు నుంచి రక్షణ కల్పించే సేఫ్ హార్బర్ ప్రొటెక్షన్ కోల్పో తారు. దేశంలోని చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది కేంద్రం. అంతర్జాతీయ ప్రమాణాల్ని ఇండియాలో తగ్గించాల్సిన అవసరం లేదు. అలాగే, భాష, సాంస్కృతికపరమైన సున్నితమైన అంశాలకు అనుగుణంగా సోషల్ మీడియా సంస్థలు తమ వ్యవస్థల్ని మార్చుకోవాలి. కేంద్రం ఈ అంశాల్ని మెటా, వాట్సాప్ వంటి వాటికి పరిమితం చేయడం లేదు. అన్ని సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌లకు వర్తించేలా చూస్తుంది. ఇటీవల వాట్సాప్ తీసుకురావాలని భావించిన యూజర్ నేమ్ విషయంలో కూడా కేంద్రం కఠినంగానే వ్యవహరించింది. వాట్సాప్ చేపట్టనున్న ఇతర అప్‌డేట్లపై కూడా కేంద్రం దృష్టి సారించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో వస్తున్న ఏఐ కంటెంట్‌పై కూడా కేంద్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ కంటెంట్ ఏఐతో రూపొందించిందా లేదా తెలుసుకునేందుకు వీలుగా ఆ ఫొటోలు, వీడియోలపై లేబుల్ ఉండేలా చూడాలని ఆదేశించింది.




## ఈవీ సీఎన్‌జీ వాహనాల ఏజ్ లిమిట్‌పై కేంద్రం కీలక
### ప్రతిపాదన ఇకపై 20 ఏండ్లు నడుపొచ్చా



కమర్షియల్ ఎలక్ట్రిక్ హైడ్రోజన్ సీఎన్‌జీ వాహనాల ఏజ్ లిమిట్ పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. జాతీయ పర్మిట్ పరిధిలో ఉన్న ఈ వాహనాల గరిష్ఠ వయసును మరో ఐదేళ్లు పెంచాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించి కేంద్ర రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం జాతీయ పర్మిట్ పరిధిలోని కొన్ని వాణిజ్య వాహనాలకు 12 ఏళ్లు, మరికొన్ని వాహనాలకు 15 ఏళ్ల వయోపరిమితి ఉంది. కేంద్ర ప్రతిపాదన అమల్లోకి వస్తే ఎలక్ట్రిక్, హైడ్రోజన్, సీఎన్‌జీ వాహనాలకు ఈ పరిమితి వరుసగా 17 ఏళ్లు, 20 ఏళ్లకు పెరగనుంది. అయితే ఈ సడలింపు అన్ని కమర్షియల్ వాహనాలకు వర్తించదు. బ్యాటరీ, హైడ్రోజన్, సహజ వాయువుతో నడిచే వాటికే పరిమితం కానుంది. కాలుష్యాన్ని తగ్గించే వాణిజ్య రవాణాను ప్రోత్సహించడంలో భాగంగానే ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. జాతీయ పర్మిట్ ఉన్న వాహన యజమానులకు మరో వెసులుబాటును కూడా కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ప్రతి ఏడాది పర్మిట్ ఆథరైజేషన్ పునరుద్ధరించుకోవాల్సి ఉండగా.. ఇకపై ఒకేసారి ఐదేళ్లకు తీసుకునే అవకాశం కల్పించనుంది. వార్షిక రుసుము రూ.16,500గానే ఉంటుంది. ఐదేళ్లకు మొత్తం రూ.82,500 చెల్లించాల్సి ఉంటుంది. వాహనాలకు సంబంధించిన పత్రాల ప్రక్రియను కూడా సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. వాహన డేటాబేస్‌ను ఉపయోగించడం ద్వారా పేపర్ వర్క్‌ను తగ్గించనుంది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ నిబంధనల్లోనూ మార్పులు ప్రతిపాదించింది. బాడీ అమర్చని చాసిస్‌కు ఆరు నెలల తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఇవ్వనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని ఒక్కోసారి 30 రోజులు చొప్పున పొడిగించే అవకాశం ఉంటుంది. ఈ ముసాయిదా నిబంధనలపై ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలు కోరారు.

నోటిఫికేషన్ ప్రజలకు అందుబా టులోకి వచ్చిన తేదీ నుంచి 30 రోజుల్లోగా అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది.

# సీజేపీ పార్లమెంట్ మార్చ్ చట్ట వ్యతిరేకం పరిస్థితి
## ఉద్రిక్తంగా మారినందుకే లాఠీఛార్జ్ ఢిల్లీ పోలీసుల వెల్లడి

ఢిలీజూలై 20న సీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన పార్ల మెంట్ మార్చ్ చట్టవ్యతిరేకం అని ఢిల్లీ పోలీ సులు తెలిపారు. ఈ మార్చ్‌కు అనుమతి లేదని, అలాగే, అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారినందువల్లే బలప్రయోగం చేయాల్సి వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టుకు పోలీసులు తమ వాదన వినిపించారు. సీజేపీ ఆందోళన సందర్భంగా అక్కడి విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు, కేంద్ర బలగాలు లాఠీచార్జి చేసిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో టియర్ గ్యాస్, పెల్లెట్స్ ప్రయోగం కూడా జరిగింది. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి.
దీంతో పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరు తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనికి ఢిల్లీ పోలీసులు బదులిస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. సీజేపీ ఆందోళనకు అనుమతి లేదని, అది చట్టవ్యతిరేకం అన్నారు. ఈ అఫిడవిట్‌లో పోలీసులు పేర్కొన్న వివరాల ప్రకారం.. సీజేపీ నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌కు జంతర్ మంతర్ వద్దకు 30,000 మంది వరకు వచ్చారు. దాదాపు మూడు కిలో మీటర్ల మేర వారంతా నిలిచి ఉన్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు 5,000 మంది పోలీసులు, భద్రతా సిబ్బంది ఉన్నారు. మొదట ఈ ర్యాలీ శాంతియుతంగా జరిగింది. ఆ తర్వాత కొందరు ఆందోళనకారులు బారికేడ్లు దాటుకుంటూ పార్లమెంట్ వైపు దూసుకొచ్చారు. దీంతో ఆందోళనకారులకు, భద్రతా బలగాలకు మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ క్రమంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీంతో వారిని అదుపు చేసేందుకే బలప్రయోగం చేయాల్సి వచ్చింది. ఈ ఘర్షణ ల్లో 240 మంది పోలీసులు, భద్రతా సిబ్బంది గాయపడ్డారు. 200 మంది ఆందోళన కారులకు కూడా గాయాలయ్యాయి. ఆందో ళనకారులు మరింత ముందుకు రాకుండా ఉండేందుకు, శాంతి భద్రతల్ని కాపాడేందుకే లాఠీ చార్జి చేయాల్సి వచ్చింది. ఆందోళనలో పాల్గొన్నవారిలో కొందరిపై క్రిమినల్ కేసులు కూడా ఉన్నాయి. 2,873 మందిపై హత్యా యత్నం, దోపిడీ, పోక్సో సహా పలు క్రిమినల్ కేసులున్నాయి. వీటిని సిట్ విచా రిస్తోంది. ఆందోళనకారుల్ని అదుపు చేసేందుకు మేకులు కలిగిన లాఠీల్ని వాడలేదు. దీనికి సంబంధించి వైరల్ అయిన ఫొటోల్లో ఉన్నది పోలీసు కాదు.. ఆందోళనకారుడు.
ఈ నిరసన సందర్భంగా కొందరు పోలీసులపై దాడికి పాల్పడ్డారు. వారిపై దాడి జరిగింది అంటూ వైరల్ అయిన కంటెంట్‌లో పూర్తి వివరాలు లేవని, వాటిలో స్పష్టత లేదని పోలీసులు తెలిపారు. ఆందోళనలో పాల్గొన్న నిందితుల్ని గుర్తించేందుకు ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ వాడినట్లు పోలీసులు తెలిపారు.
అసలు ఆ ర్యాలీకే అనుమతిలేదు. అది చట్ట వ్యతిరేకం.



## భారత ఎన్నికల వ్యవస్థను ఆదర్శంగా తీసుకోండి
### సేవ్ అమెరికా యాక్ట్ పాస్ చేయండి డోనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్ డీసీ:** భారతీయ ఎన్నికల వ్యవస్థను అమెరికా ఆదర్శంగా తీసుకోవాలని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఓ కామెంట్ చేశారు. భారత ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఎలా సాగుతుందో.. ఆ రీతిలో ఓటర్ ఫోటో ఐడీ కార్డులను మనం కూడా తీసుకురావాలని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల భారత ముఖ్య ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ .. అమెరికా ప్రభుత్వ పెద్దలతో భేటీ అయ్యారని, ఫోటో ఐడీ లేకుండానే ఎలా అమెరికాలో ఎన్నికలను నిర్వహిస్తున్నారని సీఈవో జ్ఞానేశ్ ప్రశ్నించారని ట్రంప్ పేర్కొన్నారు. ట్రుత్ సోషల్‌లో ట్రంప్ ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ట్రంప్ .. భారతీయ ఎన్నికల ప్రక్రియను మెచ్చుకున్నారు. గత జాతీయ ఎన్నికల్లో సుమారు 64.6 కోట్ల మంది ఓటు వేశారాని, దాంట్లో ఒక్క శాతం కన్నా తక్కువ సంఖ్యలో ఓటర్లు మెయిల్ ద్వారా ఓటు వేశారని, ప్రతి సింగిల్ ఓటర్‌కు ప్రత్యేకంగా ఫోటో ఐడీ కార్డు ఉందని, అయితే అదే తరహాలో అమెరికాలోనూ ఓటరు ఫోటో ఐడీలు కావాలని, దీని కోసం రూపొందించిన అమెరికా సేవ్(సేఫ్‌గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబిలిటీ) యాక్ట్‌ను ఉభయసభల్లో పాస్ చేయాల్సిన అవసరం ఉందని ట్రంప్ తన పోస్టులో వెల్లడించారువైట్‌హౌజ్ దీనిపై స్పందించింది. కేవలం అమెరికా పౌరులు మాత్రమే.. అమెరికా ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయాలన్న ఉద్దేశాన్ని వ్యక్తం చేసింది. కేవలం అమెరికా పౌరులు మాత్రమే అమెరికా ఎన్నికలను డిసైడ్ చేయాలని వైట్‌హౌజ్ తన ప్రకటనలో తెలిపింది. అమెరికా సేవ్ యాక్ట్ బిలను పాస్ చేయాలని కోరింది. ఫెడరల్ ఎన్నికల వ్యవస్థలో ఓటు వేయడానికి ముందు రిజిస్టర్ చేసుకోవాలని, దీని కోసమే ఈ చట్టాన్ని ప్రతిపాదిస్తున్నట్లు వైట్‌హౌజ్‌త తెలిపింది. అయితే మెయిల్ ద్వార వేసే ఓట్ల విషయంలో ఆంక్షలు పెట్టింది. మే మెయిల్ ఓటుకు అర్హులు అని ప్రతిపా దించారు.

## ఇమ్రాన్‌ఖాన్‌ను జైలు నుంచి ఆస్పత్రికి తరలించండి
### ప్రభుత్వానికి పాక్ సుప్రీంకోర్టు ఆదేశం

**పాకిస్తాన్:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు భారీ ఊరట లభించింది. అనారోగ్యంతో బాధపడు తున్న ఆయనను జైలు నుంచి ఆస్పత్రికి తరలి ంచాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇమ్రాన్ ఖాన్ (73) 2023, ఆగష్టు నుంచి రావల్పిండిలోని అడియాలా జైలులో ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. కొంతకాలంగా ఆయనను కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఎవరూ పెద్దగా కలవలేదు. ఇందుకు ప్రభు త్వం అనుమతించడం లేదు. పైగా ఆయన అనారోగ్యం క్షీణిస్తోందన్న ప్రచారం జరుగు తోంది. దీనిపై ఇమ్రాన్ ఖాన్ కుటుంబ సభ్య లు, ఆయన పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆయన తరఫున పాక్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆయనకు చికిత్స అందించాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఇమ్రాన్‌ఖాన్‌ను వెంటనే చికిత్స కోసం ఇస్లామాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలిం చాలని ఆదేశించింది. 48 గంటల్లోగా ఆయన కు షిఫా ఇంటర్నేషనల్ ఆస్పత్రిలో చికిత్స అందించాలని, సెప్టెంబర్ 16 వరకు అక్కడే ఉంచాలని సూచించింది. అక్కడ నిపుణులైన వైద్యబృందం ఆయన ఆరోగ్యాన్ని పరిశీలించి, నివేదిక ఇస్తుందని తెలిపింది. ఈ బృందంలో ఇమ్రాన్ వ్యక్తిగత వైద్యుడితోపాటు అతడి సోదరి డా. అలీమా ఖాన్ కూడా ఉండాలని సూచించింది. అలాగే, ఆస్పత్రిలో అతడి కొడు కులు సహా కుటుంబ సభ్యులను కలుసుకు నేందుకు అనుమతించాలని వ్యక్తం చేసింది.




# డల్లాస్‌లో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**డల్లాస్, టెక్సాస్:** డల్లాస్ పరిసర ప్రాంతం ఇర్వింగ్ నగరంలో ఉన్న అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ స్మారకం వద్ద 'హర్ ఘర్ తిరంగా' అనే నినాదంతో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ కార్యదర్శి రావు కల్వల స్వాగత శుభాకాంక్షలతో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ముందుగా సంగీత గురు సమీర శ్రీపాద ఆధ్వర్యంలో శిష్యులు అమెరికా జాతీయగీతంతో సహా అనేక భారతదేశభక్తి గీతాలను ఆలపించారు. మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి "భారతదేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని మహాత్మాగాంధీ, నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్, నేతాజీ, వీర సావర్కర్, భగత్ సింగ్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ త్యాగాలు మరువలేనివి అని అన్నారు. ప్రవాస భారతీయులుగా అమెరికా దేశ చట్టాలను గౌరవిస్తూ అమెరికా జనజీవన స్రవంతిలో భాగం కావలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇర్వింగ్ నగర మేయర్ ఎల్ జపంటా మాట్లాడుతూ.. రెండు ప్రముఖ ప్రజాసామ్య దేశాలైన అమెరికా, భారత్ మధ్య దృఢమైన సంబంధాలు నెలకొల్పడంలో ప్రవాస భారతీయులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అన్నారు. భారత జాతీయగీతంతో పాటు అమెరికా జాతీయగీతం కూడా ఆలపించడం సబబుగా ఉందంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ఈనాడు దినపత్రిక సంపాదకులు ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'ప్రవాస భారతీయులు మాతృభూమికి వేల మైళ్ల దూరంలో ఉన్నా వారి హృదయాలకు భారతదేశం ఎల్లప్పుడూ దగ్గరగానే ఉంటుందని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విదేశంలో విస్తరిస్తూ, భారతదేశ ప్రగతికి తోడ్పడుతున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత 79 సంవత్సరాల్లో భారత్‌లో అక్షరాస్యత 12 నుంచి 81 శాతానికి పెరిగిందని అన్నారు. ఒకప్పుడు ఆహార కొరతతో బాధపడిన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల ఉత్పత్తి దారుల్లో ఒకటిగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల సంఖ్య 20 నుంచి 1200కు పైగా పెరిగాయని, విమానాశ్రయాల సంఖ్య 12 నుంచి 166 కు పెరిగాయని వివరించారు. కొవిడ్ సమయంలో ఎన్నో దేశాలకు సైతం టీకాలను అందించే స్థాయికి భారత్ చేరిందని అన్నారు.



### అమెరికా సైనికులను చంపితే రూ.28 లక్షలు
#### ఆ పని మహిళలు చేస్తే రెట్టింపు నజరానా



**టెహ్రాన్:** ఒక అమెరికా సైనికుడిని పట్టుకొన్నా, చంపినా రూ.28 లక్షలు బహుమతిగా అందిస్తామని ఇరాన్ సైన్యం ప్రకటించింది. ఈ పని మహిళలు చేస్తే రెట్టింపు మొత్తం కానుకగా అందిస్తామని తెలిపింది. టెహ్రాన్‌లోని ఓ కార్యక్రమంలో ఇరాన్ సైన్యాధిపతి అమీర్ హతామీ ఈ ప్రకటన చేశారు. దీన్ని ఆయన 'ఆర్థిక జీహాద్'గా అభివర్ణించారు. దేశ యుద్ధ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్న ప్రజల అభ్యర్థన మేరకు పథకాన్ని ప్రవేశపెట్టినట్టు ఆయన తెలిపారు. పశ్చిమాసియాను వీడాలని అమెరికాను మరో సారి ఆయన కోరారు. 'వాళ్లకు పర్షియన్ గల్ఫ్‌లోకి, ఓమన్ గల్ఫ్‌లోకి, హెర్మూజ్ జల సంధిలోకి ప్రవేశించేందుకు ఇంకెంత మాత్రం అనుమతి లేదు' అని ఆయన అన్నారు.

## రజినీకాంత్ జైలర్ 2 నుంచి అదిరిపోయే అప్‌డేట్ ఫస్ట్ సింగిల్ వచ్చేది అప్పుడే



సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీక్వెల్ చిత్రం 'జైలర్ 2' నుంచి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేశారు. ది ఫీస్ట్ ఈజ్ రెడీ అంటూ చిత్ర బృందం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ ఫస్ట్ సింగిల్ ఆగస్టు 21వ తేదీన విడుదల కానున్నట్లు చిత్రబృందం తెలిపింది.రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. మొదటి భాగం మ్యూజిక్‌తో ఏ విధంగా థియేటర్లను షేక్ చేసిందో, ఇప్పుడు ఈ సీక్వెల్ సాంగ్ తో కూడా అదే రేంజ్ మ్యాజిక్ రిపీట్ చేయడానికి అనిరుధ్ సిద్ధమవుతున్నారు. మరోరివైపు ఈ సినిమాను అక్టోబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రంలో రజినీకాంత్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ, నిర్మల్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.


## న్యూయార్క్ ఇండియా డే పరేడ్‌లో బుట్టబొమ్మ పాటకి స్టెప్పులేసిన పూజా హెగ్డే





అమెరికాలోని న్యూయార్క్‌లో ఘనంగా జరిగిన 'ఇండియా డే పరేడ్' వేడుకల్లో టాలీవుడ్ ప్రముఖ నటి పూజా హెగ్డే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకలకు గౌరవ అతిథిగా హాజరైన ఆమె, అక్కడి ప్రవాస భారతీయ ప్రజలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె తన కెరీర్‌లోని సూపర్‌హిట్ సాంగ్ 'బుట్టబొమ్మ'కు లైవ్‌లో డ్యాన్స్ చేసి అందరినీ అలరించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.న్యూయార్క్ వీధుల్లో పరేడ్ సాగుతున్న సమయంలో పూజా హెగ్డే ఉత్సాహంగా 'బుట్టబొమ్మ' హుక్ స్టెప్స్ వేస్తూ కనిపించారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటించిన 'అల వైకుంఠపురములో' చిత్రంలోని ఈ పాటకు సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందించగా, అర్మాన్ మాలిక్, శ్రీకృష్ణ ఆలపించారు. ఈ పాట అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా, యూట్యూబ్‌లో ఏకంగా 947 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది. న్యూయార్క్ వీధుల్లో వేలాది మంది భారతీయుల మధ్య మన దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా పూజా హెగ్డే అభివర్ణించారు.ఈ వేడుకలను అద్భుతంగా నిర్వహించడంతో పాటు తనకు ఈ అవకాశం కల్పించిన 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్' నిర్వాహకులకు, న్యూయార్క్ అధికారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలను కూడా ఆమె తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. అందులో ఆమె మన జాతీయ జెండాను పట్టుకుని చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోలు, న్యూయార్క్ పోలీసు శాఖ కౌంటర్ టెర్రరిజం బ్యూరో అధికారులతో దిగిన చిత్రాలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

## ఎన్టీఆర్ త్రివిక్రమ్ సినిమాపై హాట్ టాపిక్ ట్రెండింగ్‌లో ఆ రెండు టైటిల్స్






టాలీవుడ్ మోస్ట్ అంటెసిపేటెడ్ కాంబినేషన్లలో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రాబోయే సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికర వార్త తెగ చక్కర్లు కొడుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఎన్టీఆర్ ఆర్ట్స్' తాజాగా రెండు సూపర్ టైటిల్స్‌ను అధికారికంగా రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. తారక్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా బయటకు వచ్చిన ఈ టైటిల్స్ మరింత హైప్‌ను సృష్టిస్తున్నాయి.ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'దేవసేనాపతి' మరియు 'గాడ్ ఆఫ్ వార్' అనే రెండు టైటిల్స్‌ను ట్రేడ్ వర్గాల్లో రిజిస్టర్ చేయించినట్లు సమాచారం. ఈ రెండు టైటిల్స్ వింటుంటేనే ఇదొక పౌరాణిక టచ్ ఉన్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే ఊహాగానాలు ఫ్యాన్స్ మధ్య జోరుగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి సంబరొధించి త్వరలోనే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

ఎన్టీఆర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రాజెక్ట్‌కు ఏ టైటిల్ ఫిక్స్ చేస్తారనేది ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.


## నా కూతురు సోనాక్షి ట్రోలింగ్ వెనుక బీజేపీ ఐటీ సెల్ హస్తం ఉంది శత్రుఘ్న సిన్హా



బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాపై సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ అంశంపై ఆమె తండ్రి, ప్రముఖ నటుడు-రాజకీయ నాయకుడు శత్రుఘ్న సిన్హా సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన కూతురిపై వస్తున్న ఆన్‌లైన్ దాడి పూర్తిగా ఆర్గానిక్ కాదని, దీని వెనుక భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఐటీ సెల్ హస్తం ఉందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో సోనాక్షిని టార్గెట్ చేస్తున్నవారు చాలామంది పెయిడ్ ట్రోలర్స్ అని, వారు మాట్లాడుతున్న విషయాలపై కనీస అవగాహన కూడా ఉండదని ఆయన విమర్శించారు.జార్ఖండ్‌లో ఇటీవల జరిగిన విద్యార్థి ఉద్యమాల సమయంలో సోనాక్షి స్పందించలేదంటూ కొందరు ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే. అయితే, జార్ఖండ్ పిల్లల కోసం సోనాక్షి చాలా బలంగా తన మద్దతును తెలిపిందని శత్రుఘ్న సిన్హా స్పష్టం చేశారు. ఈ ట్రోలింగ్‌ను సోనాక్షి పెద్దగా పట్టించుకోవడం లేదని, తన జీవితంలో ఇతర ముఖ్యమైన విషయాలపై దృష్టి పెడుతుందని ఆయన తెలిపారు. గతంలోనూ పలు సామాజిక, రాజకీయ అంశాలపై సోనాక్షి గళం విప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే, ఆమె భవిష్యత్తులో రాజకీయాల్లోకి వస్తారా లేదా అనే దానిపై స్పష్టతనిస్తూ..

తాను ఈ విషయంపై ముందైతే అడిగేవాడినని, ప్రస్తుతం ఆమె స్వయంశక్తితో ఎదిగిన సమర్థురాలైన కుమార్తె అని శత్రుఘ్న సిన్హా ప్రశంసించారు. సినిమాల విషయానికి వస్తే, సోనాక్షి చివరిసారిగా ఓటీటీలో లీగల్ డ్రామా 'సిస్టమ్' చిత్రంలో లాయర్‌గా కనిపించారు. త్వరలోనే ఆమె 'దహాడ్ సీజన్ 2' చిత్రంలో నటించనున్నారు.

## తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన పల్లెబురుసుపై బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసలు


తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన 'పల్లెబురుసు' చిత్రం విడుదలై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో ఇటీవల కాలంలో వస్తున్న భారీ యాక్షన్ సినిమాలకు పూర్తి భిన్నంగా, అత్యంత సహజమైన కుటుంబ కథాంశంతో రూపొందిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రశంసలు కురిపించారు. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసల వర్షం కురిపించారు. లెటర్‌బాక్స్ వేదికగా ఈ చిత్రానికి ఏడుకి ఐదు స్టార్ల రేటింగ్ ఇస్తూ ఆయన ఒక అద్భుతమైన రివ్యూను పంచుకున్నారు.

ప్రస్తుత చిత్ర పరిశ్రమలో రొటీన్ యాక్షన్ సినిమాల జోరు ఎక్కువగా ఉందని, వాటి మధ్య ఈ 'పల్లెబురుసు' ఒక సరికొత్త రిఫ్రెషింగ్ మార్పులా కనిపిస్తోందని అనురాగ్ కశ్యప్ కొనియాడారు. సినిమా చాలా సింపుల్‌గా, ఆకట్టుకునేలా సాగుతూ ప్రేక్షకులను నిత్యం నవ్విస్తుందని ఆయన తెలిపారు. 'కేరాఫ్ కంచరపాలెం', 'రావు బహదూర్' చిత్రాల దర్శకుడు వెంకటేష్ మహా ఎంట్రీని గుర్తు చేస్తూ, నూతన దర్శకుడు ఉదయ్ చౌహాన్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప సినిమాలు తీయ గలడంటూ ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు. కేవలం లెటర్‌బాక్స్‌లోనే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ఈ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, ఇదొక అరుదైన డ్రామెడీ (డ్రామా ం కామెడీ) చిత్రమని అభివర్ణించారు.సాధారణ కుటుంబంలో తండ్రీ కొడుకుల మధ్య జరిగే ఒక చిన్న వివాదం చుట్టూ ఈ కథ నడుస్తుంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో కొడుకు తనకు టూత్ బ్రష్ కొనివ్వలేదంటూ ఒక వృద్ధ తండ్రి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం కథాంశం. ఈ చిన్న ఫిర్యాదు కాస్తా క్రమంగా పెద్ద లీగల్ మరియు భావోద్వేగ యుద్ధంగా మారి, వారి మధ్య సంవత్సరాలుగా దాగి ఉన్న ఏకాంతం, మనస్పర్థలను ఎలా బయటపెట్టిందనేదే ఈ చిత్ర కథాసారాంశం. ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తండ్రీకొడుకులుగా ప్రధాన పాత్రల్లో నటించి అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించారు.

ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మాణం వహించగా, నాగార్జున ఈ ప్రాజెక్ట్‌ను సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్మశానవాటికలో ఏడుస్తున్న ఒక వృద్ధుడిని చూసి తనకు వచ్చిన ఆలోచన నుంచే ఈ కథను రూపొందించినట్లు దర్శకుడు ఉదయ్ చౌహాన్ గతంలో వెల్లడించారు.


## సీఎం విజయ్ తనయుడి సిగ్మా రిలీజ్ డేట్ ఫిక్స్ గాంధీ జయంతిన రాబోతున్న సందీప్ కిషన్




కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా 2026 అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు.

ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రవితేజ ఇరుముడి సెన్సార్ పూర్తి రన్‌టైం ఎంతంటే




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

## ఇది ఒక తమిళ క్లాసిక్ డీసీ సినిమాపై అల్లు అర్జున్ ప్రశంసలు



తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' (ఐజ) చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు.

ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బ్లాస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఓటీటీలోకి దళపతి విజయ్ జన నాయగన్ స్ట్రీమింగ్ ఎప్పుడంటే



కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' (తెలుగులో 'జన నాయకుడు') డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్ సినిమా త్వరలోనే ఓటీటీ ప్రేక్షకులను అలరించనుంది. సెన్సార్ సమస్యలు మరియు వివిధ కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకు జూలై 23న థియేటర్లలో విడుదలైంది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీని ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్ జీ5 (జుజు5) సంస్థ అధికారికంగా ఓటీటీలోకి తీసుకువస్తోంది.ఆగస్టు 21వ తేదీ నుంచి ఈ సినిమా జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక వెల్లడించారు మేకర్స్. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి ఈ డిజిటల్ ప్రీమియర్ అందుబాటులోకి రానుంది. అయితే, హిందీ వెర్షన్ మాత్రం కొద్ది వారాల తర్వాత స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. విజయ్ కెరీర్‌లో చివరి సినిమా కావడంతో పాటు థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్సయిన అభిమానులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.